


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 7 జులై 2025 పేజీలు 8


## నేడు రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాక.

- సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నేడు సోమవారం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామానికి వస్తున్న సందర్భంగా మన్ననూర్లో ఐటిడిఏ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఉన్నతాధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. అనంతరం మన్ననూర్ లోని గిరిజన భవన్ వద్ద నిర్వహించే సభ ఏర్పాట్లను మరియు సభ స్థలాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రోహిత్ గోపిడి, కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కలెక్టర్....ఆదేశాలు బేఖాతర్

- కోయిల్ కొండలో...ఆగని ఇసుక అక్రమ రవాణా
- సూరారం, లింగల్చేడ్, శేరి వెంకటాపూర్ లో భారీగా ఇసుక డంపింగ్
- రాత్రిలలో బెంజ్, టిప్పర్లతో ఇసుక అక్రమ రవాణా
- సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ కోయిల్ కొండ మండలంలో యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుందని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఆదివారం నేనుసైతం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోయిల్ కొండ మండలం సూరారం, లింగల్చేడ్, శేరి వెంకటాపూర్, మోదీపూర్ పెద్దవాగుల్లో పగటిపూట అక్రమంగా ఇసుక డంపులు పోసి, రాత్రులలో అక్రమంగా ఇసుకను బెంజ్ లు, టిప్పర్లతో తరలిస్తున్నారని ఆయన తెలిపారు. రాత్రులలో ఇసుక అక్రమ రవాణాలను వెంటనే నిలుపు చేసేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయంద్ర బోయిని ప్రవీణ్ కోరారు. గత నాలుగైదు నెలలుగా కోయిల్ కొండ మండలంలో ఇసుక మాఫియా పదే పదే అక్రమ రవాణాకు తెరలేపిందన్నారు. కోయిల్ కొండలోని దాదాపు ఐదు నుంచి ఆరు అనధికారిక రీచుల నుండి ప్రతి రోజు



రాత్రి సమయంలో 20 నుంచి 30 బెంజ్ లు, 10 నుంచి 20 టిప్పర్లతో ఇసుక మాఫియా దర్జాగా ఇసుకను అక్రమ రవాణా చేస్తుందన్నారు. కోయిల్ కొండ తహసిల్దార్ పై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం ఈ ఇసుక అక్రమ రవాణాపై గతంలో తాము పలుమార్లు ఫిర్యాదు చేశామని ఈ విషయంపై తెలంగాణ ప్రభుత్వం కోయిల్ కొండ తహసిల్దార్ రాజ గణేష్ పై విచారణకు ఆదేశించిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా కోయిల్ కొండ తహసిల్దార్ రాజ గణేష్ ఈ ఇసుక మాఫియాకు బహిరంగంగా మద్దతు తెలుపుతున్నారని కోయిల్ కొండలో పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా కొందరు పోలీసు, రెవిన్యూ అధికారులు ఇసుక మాఫియాతో కుమ్ముక్కై ట్రాక్టర్, బెంజ్ లకు మూడు వేల నుంచి 10 వేల రూపాయలు లంచాలు తీసుకొని చూసి చూడనట్లు వ్యవరిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. సూరారం, లింగల్చేడ్, శేరి వెంకటాపూర్, మోదీపూర్ పెద్దవాగుల్లో రాత్రి వేళలో జేసీబీ లతో లక్షలాది రూపాయల ఇసుకను అక్రమంగా హన్వాడ, నారాయణపేట, మహబూబ్ నగర్ తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారని, ఇకనైనా జిల్లా కలెక్టర్ విజయంద్ర బోయి వెంటనే స్పందించి ఈ ఇసుక అక్రమ రవాణాను ఆపాలని ఆయన కోరారు . అంతేకాకుండా ఈ ప్రాంతాల్లో భారీగా ఇసుక డంపులు ఉన్నాయని ఆయన తెలిపారు. లేనిపక్షంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయించి ఇసుక మాఫియా చర్యలు తీసుకునే వరకు నేనుసైతం పోరాడుతుందని ప్రవీణ్ తెలిపారు.



## శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో కన్నుల పండుగగా..

- స్వామివారికి లక్ష పుష్పార్చనలి
- గోవింద నామస్మరణతో పులకరించిన కురుమూర్తి గిరులు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** భక్తజనం కోరిన కోర్కెలను తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతూ, పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతూ, శ్రీ తిరుమల వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా పిలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి పుణ్యక్షేత్రంలో ఆషాడశుద్ధ శయనేకాదశి (తొలి ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం స్వామివారి సన్నిధిలో శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ కురుమతి స్వామికి లక్ష పుష్పార్చన పూజలను భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, శ్రీ స్వామివారికి పంచామృత అభిషేకం, విశ్వక్సేవ పూజ, పుణ్యావాచకంపూజా కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ కురుమూర్తి స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలను ధరింపజేసి అందమైన పూలతో అలంకరించి ఆలయ అర్చకులు మండపంలో ఉంచారు. మంగళ వాయిద్యాలు, భక్తుల గోవింద నామ స్మరణ మధ్య స్వామి అమ్మవార్లకు లక్ష పుష్పార్చన పూజలను వేద మంత్రొచ్చారణలతో ఆలయ అర్చకులువైభవంగా జరిపించారు. శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరుడికి లక్ష పుష్పార్చన పూజలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్వామి వారి లక్ష పుష్పార్చన పూజలో పాల్గొని కన్నులారా వీక్షించి పునీతులయ్యారు. అడుగడుగున గోవింద నామస్మరణతో కాంచన గుహ పులకరించింది. అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఆలయ ఈవో మధనేశ్వర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు భాస్కరాచారి ,గౌని రాము, చక్రవర్ధన్ రెడ్డి, కమలాకర్, బాల వెంకటేశ్వర్లు లతోపాటు ఆలయ అర్చకులు వెంకటయ్య, సత్యనారాయణ, అనంత విజయ్, దేవస్థాన సిబ్బంది, భక్తులు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి.

- ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్య





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మానవతా ఫౌండేషన్ ఫౌండర్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్య తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ గార్డెన్ లో ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరం రెండవ రోజు విజయవంతమైంది. ఈ కంటి వైద్య శిభిరం ను డాక్టర్ రమ్య సందర్శించి మాట్లాడుతూ నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలతో వారి కంట్లో వెలుగులు నింపుతున్న గొప్ప మనసున్న నాయకుడు సుంకిరెడ్డి అని ప్రససించారు, కంటి సర్జరీలతో పాటు ఉచిత అద్దాల పంపిణి చేస్తూ ప్రతి ఒక్కరి కంటి సమస్యకు పరిష్కారం చేస్తున్న సుంకి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, అనంతరం వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రజలతో మాట్లాడుతూ కంటి చికిత్సలకు సంబంధించిన వివరాలను తెలుసుకొని, ఉచిత కంటి శస్త్ర చికిత్స వాటి అవశ్యకతను వివరించారు, ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, రెండవ రోజు ఉచిత కంటి వైద్య శిబిరానికి 600మంది హాజరయ్యారు, అందులో 440 మందికి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. 28 మంది కంటి శుక్లాల సర్జరీ కి ఎంపికయ్యారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 263 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణి చేశారు, ఈ కార్యక్రమంలో మానవతా ఫౌండేషన్ సభ్యులు సందీప్, ప్రవీణ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, జైపాల్ రెడ్డి, యూసఫ్, రఘు, గణేష్, రమేష్ నాయక్, శ్రీపతి, శేఖర్, రాఘవేందర్, శ్రీను, నాగిళ్ల శివ, మహేష్, భాస్కర్, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## గురుపౌర్ణమి రోజున శ్రీ కృష్ణ పరమాత్మ కే గురుపూజ చేయాలి. - శ్రీ కృష్ణం వందే జగద్గురుమ్



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** జూలై 10 వ తేదీ గురు పౌర్ణమి పండుగ ను పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" కొత్త కోట కమిటీ , వనపర్తి కమిటీ ల సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి జిల్లా, కొత్త కోట మండలం టౌన్లో స్ఫూర్తి హైస్కూలు చుట్టు పరిసర ప్రాంతాలలో త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాల ప్రచారం చేయడం జరిగింది. జ్ఞానము బోధించే వాళ్ళను గురువు అంటారు.. అలాంటిది ఏకంగా భగవద్గీత నే బోధించిన వ్యక్తి ని జగద్గురువు అనాలి. కాబట్టి ప్రపంచానికి అత్యుత్తమ భగవద్గీత జ్ఞానం అందించిన శ్రీకృష్ణుడి ని మాత్రమే జగద్గురువు అనాలి తప్ప ఇతరులు గురుపౌర్ణమి రోజు ఆరాధన అనర్హులు.. గురుపౌర్ణమి రోజు గొప్ప జ్ఞానం ఇచ్చిన శ్రీకృష్ణ పరమాత్మ ని మాత్రమే జగద్గురువు గా భావించి పూజ చెయ్యాలి అని తెలియజేశారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- కొత్తకోట కమిటీ, వనపర్తి కమిటీ అధ్యక్షులు, సభ్యులు విజయ భాస్కర్ రెడ్డి ,వెంకట్రాములు, పురుషోత్తం, మాసన్న వేణుగోపాల్, బాలకృష్ణ, శివ, పద్మ, కృష్ణయ్య, నాగరత్నం, లలిత లు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** పండుగ సాయన్న ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో మండల పీఏసీఎస్ చైర్మన్ మాడెమోని నర్సింలు,మండల ఏఎంసీ చైర్మన్ హరలింగం ఆధ్వర్యంలో ముదిరాజ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను,అధికారులను ప్రశ్నించి,ఎదిరించి,తన సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని,ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడు. కానీ ఆధిపత్య శక్తులైన దేశముక్ లు,కరణంపటేళ్లు,భూస్వాములు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను చంపించారని,బహుజన రాజస్థాపనకు ఆయన చేసిన కృషి ఆదర్శంగా తీసుకొని,ఆయన ఆశయాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు పటేల్,లక్ష్మయ్య,కోట్ల రాజేష్,ఆనంద్,సత్యం,కొల్లి నరసింహులు,నరేష్,గోపాల్,శివ తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రముఖుడి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి

## - నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల గ్రామానికి చెందిన కొత్త యశోద ఫంక్షన్ హాల్ యజమాని కొత్త చిన్న జంగి రెడ్డి ఆదివారం అనారోగ్యంతో తుది శ్వాస విడిచినారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మద్దతు తెలిపారు. మండలంలోని స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కొత్త చిన్న జంగి రెడ్డి సేవలనుస్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ,మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి,అనుష ప్రాజెక్టు అధినేత జలంధర్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా గంజి నరసింహులు ప్రథమ వర్ధంతి వేడుకలు



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** గంజి నరసింహులు ప్రథమ వర్ధంతిని స్థానిక హమాలి యూనియన్ భవనంలో హమాలి యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆదివారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలీ యూనియన్ అధ్యక్షుడు గోనెల ఆంజనేయులు మాట్లాడుతూ గంజి నరసింహులు హమాలి యూనియన్ అధ్యక్షులుగా ఉండి హమాలి కార్మికులకు అనేక సేవలు అందించారని అన్నారు. హమాలీలకు రేట్ల విషయంలో యజమానుల పక్షాన ఉండకుండా కార్మికుల పక్షాన ఉండి నిజాయితీగా మాట్లాడేవాడని సిఐటియు లైను ప్రకారము ఉండేవాడని అన్నారు. సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్ మాట్లాడుతూ గంజి నరసింహులు పెద్దమనిషిగా అధ్యక్షుడిగా అనేక సిఐటియు ఇచ్చే పిలుపుల్లో పాల్గొని జయప్రదం చేసేవాడని అన్నారు. హమాలి కార్మికులకు బండ్లు దింపేటప్పుడు ప్రమాదాలు జరిగితే వారికి యజమానులతో మాట్లాడి న్యాయం జరిపించే వారని అన్నారు. హమాలీలు జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాలుగు లేబర్ కోట్లకు వ్యతిరేకంగా ప్రతి కార్మికుడు సమ్మెలో పాల్గొని మోడీ ప్రభుత్వము రోజుకు 178 రూపాయలుగా నిర్ణయించి కార్మిక ద్రోహానికి పాల్పడింది. దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత హమాలీలపై కార్మిక వర్గం పై ఉన్నది ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతకు విచ్ఛిన్నం చేసే చర్యలకు ప్రతిఘటించేందుకు జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు టౌను కన్వీనర్ రాజకుమార్ హమాలీ యూనియన్ నాయకులు గోనెల నాగరాజు గోవర్ధన్ గోకరి నర్సింహులు, నిరంజన్ నరసింహులు హామాలి నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా తొలి ఏకాదశి పూజలు





**గోపాలపేట మేజర్ మ్యాస్ :** గోపాలపేట మండలంలో ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి పర్వదినాన్ని వైభవంగా సాంప్రదాయబద్ధంగా ప్రజలు పూజలు చేశారు ఈ సందర్భంగా శ్రీ శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ఏకాదశి పర్వదిన న్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు శుద్ధి పుణ్యాహవాచన విశ్వక్సేన ఆరాధన స్వామి వారికి అభిషేకం అలంకరణ చేశారు సామూహిక సత్యనారాయణ వ్రతం పూజలు చేశారుపూజా కార్యక్రమానికి వనపర్తి నుండి న్యాయమూర్తి కవిత కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు అదేవిధంగా శ్రీ చెన్నకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు బుద్ధారం గండి ఆంజనేయస్వామిఫ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు పూజార్లు రంగాచారి గోపాల చారి తదితరులు ఉన్నారు.

## మత సామరస్యానికి ప్రతిక మొహరం



**లింగాల, మేజర్ న్యూస్:** మత సామరస్యానికి ప్రత్యేకగా హిందువులు మహమ్మదీయులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే మొహరం పండుగను మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. వలసలకు వెళ్లిన గిరిజనులు తమ మొక్కుబడులను తీర్చుకోవడానికి స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామాలన్నీ కళకళలాడాయి. వివిధ గ్రామాలకు చెందిన పీర్లు మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల గుండా తిరుగుతుండగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. డప్పుల మోతల మధ్య భక్తులు లయ బద్ధంగా నృత్యం చేస్తుండగా మహిళలు బొడ్డెమ్మలతో పాటలు పాడుతూ యువకులు కోలాటమాడుతూ మొహరం వేడుకలను సాంప్రదాయ రీతిలో ఘనంగా జరుపుకున్నారు.

# రోడ్డంతా గుంతల మయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం ఉండాలని అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి గ్రామాలకు రోడ్లు గుంతలుగా మరి వాహనాలు వెళ్లడానికి వీలు లేకుండా ఉంటుంది ప్రతి గ్రామానికి రోడ్లు బాగుండాలని ప్రజాప్రతినిధులు చెబుతుంటారు కానీ కొన్ని కొన్ని రోడ్లు గుంతలుగా మరి వాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు అవుతున్నాయి ఆకోవకే చెందినది మండల పరిధిలోని చాకలి పల్లి రోడ్డు దుస్థితి గుంతలుగా మారి అధ్వానంగా ఉందని పలువురు వాహనదారులు అంటున్నారు గోపాలపేట నుండి చాకలి పల్లి తూడుకుర్తి మీదుగా నాగర్ కర్నూల్ కు వెళ్లే రోడ్డు గుంతలు పడి వాహనాలు మోటర్ సైకిల్ వెళ్లాలంటేనే ఇబ్బందిగా ఉందని వాహనచోదకులు వాపోతున్నారు రోడ్డుపైన ప్రతినిత్యం వందలాది వాహనాలు వెళ్తూ ఉంటాయి ఈ రోడ్డు నుండి నాగర్ కర్నూల్ కు వెళ్లాలంటే దాదాపు పది కిలోమీటర్లు దూరం తగ్గుతుంది పూర్వము నాగర్ కర్నూలు వెళ్లాలంటే ప్రధాన రోడ్డు ఇదే అని పెద్దలు చెప్తున్నారు ప్రస్తుతం ఆర్టీసీ బస్సు వనపర్తి నుండి చాకలి పల్లి తోడుకుర్తి మీదుగా నాగర్ కర్నూల్ కు వెళ్ళుచున్నది గుంతలతో ఉన్న రోడ్డుపైన వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉందని డ్రైవర్లు అంటున్నారు ఈ రోడ్డు వెడల్పు చేయాలన్న ప్రతిపాదన ప్రభుత్వం దృష్టికి ఉన్న ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవడం లేదని పలువురు అంటున్నారు కొద్దిపాటి వర్షం కురిసిన రోడ్డుపైన నీరు ఆగి వెళ్లడానికి ఇబ్బందులకు గురవుతున్నట్లు వాన దారులు అంటున్నారు ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి గుంతల మయమైన రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

## మీరాసిపల్లి లో ఘనంగా మొహర్రం వేడుకలు



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మండలం మిరాసిపల్లి గ్రామంలో ఘనంగా మొహర్రం వేడుకలను మసీదులలో పీర్లను మసీదుల నిర్వాహకులు నెలకొల్పారు. గత ఎనిమిది రోజులుగా పీర్ల మసీదులలో భక్తుల సందడి నెలకొన్నది. మీరాసి పల్లి లో మౌలాలి పీర్ల సవారీ ప్రత్యేకత భక్తుల మొక్కులు తీర్చుకునేందుకు తండోపతండలుగా భక్తులువచ్చి పోటెల్లతోటి కందుర్లు , మాలిజలు చేసి మొక్కుబడి చెల్లించుకున్నారు. కుల మతాలకు అతీతంగా ప్రజలు పాల్గొని రాత్రివేళల యందు మసీదు ముందర తవ్విన అలాయ్యి (గుండం) దగ్గర కోలాటాలతో, బొడ్డెమ్మలతో ఆటపాటలతో ఆడుతూ వేడుకలలో పాల్గొన్నారు.

## నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆదివాసి చెంచులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ.

## టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామానికి నేడు సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రానున్నారని ఈ సందర్భంగా నల్లమల ఆదివాసి చెంచులకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేయనున్నారని, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మననూరు లోని గిరిజన భవన్ లో మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విచ్చేస్తున్నారని. ఈ సందర్భంగానల్లమల ఆదివాసి చెంచులకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని మరియు భూ-భారతి సమస్యలు మొదలైన అంశాలపై సమస్యలు చర్చించడానికి పరిష్కరించడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, కావున ఆదివాసి ప్రజలు, అచ్చంపేట నియోజకవర్గ వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పెద్దవత్తున తరలివచ్చి యొక్క సభా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలను కొనసాగిద్దాం

### - బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.





**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎదురుగా డాక్టర్. బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసి సంఘసంస్కర్త స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధాని, కార్మిక రక్షణ శాఖ మంత్రిగా సామాజిక న్యాయ హరిత కులం కోసం కృషి చేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ గారి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## చిరుత తిరుగుతున్నస్థలాన్ని పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారులు



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** గత నాలుగు ఐదు రోజుల నుంచి చిరుతను చూసి తమపై ఎక్కడ దాడిచేస్తుందని పశువులు మేకలు లాంటివి రోజు మేతకోసం రోజు అడవికి వెళుతూ ఉంటాం పశువుల మేత కోసం అడవికి వెళ్లాలంటే చిరుతనుచూసి భయంవేస్తుందిఅని చుట్టుపక్కల పొలాలు ఉన్నరైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు.ఆముదాలగడ్డ తండకు చెందిన ఓ వ్యక్తి మేకలు మేపడానికి నాలుగు రోజుల క్రితం అడవికివెళ్లారు ఒకమేక కనిపించకపోవడంతో చిరుతదాడిచేసి మేకను తినిఉంటదేమో అనుమానంతో మేక యజమానిఅని ఉన్నాడు చిరుత తిరుగుతున్న స్థలానికి గ్రామస్తులను పశువులను మేతకోసం అటువైపు ఎవరు వెళ్లకూడదని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని గ్రామంలో డబ్బుసాటింపుచేశారు. ఆదివారం ఫారెస్ట్ అధికారులు చిరుత తిరుగుతున్నస్థలాన్ని బీట్ఆఫీసర్,లావణ్య,శ్రీనివాసులు పరిశీలించారు.చిరుత తిరుగుతున్నస్థలంలో ఎటువంటి ఆనవాలు లేకపోవడంతో చిరుతను పట్టుకునేందుకు ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు.ఎఫ్ఆర్వో అబ్దుల్ హై తెలిపారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** హిందూమహాసభ,రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యమైన వాడని,1951లోభారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించి,ఆధునిక హిందుత్వ,హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడని.హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన,ముఖర్జీ జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శి గణేష్ చారి,మండల సోషల్ మీడియా కన్వీనర్ నరేష్ ముదిరాజ్,సంద రమేష్,పాశంసురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10 న మాతా మాణికేశ్వరి జన్మదినోత్సవ వేడుకలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణ ,కర్ణాటక రాష్ట్రం నారాయణపేట జిల్లా సరిహద్దుల్లోయానగుంది సూర్య నంది క్షేత్రం పై వెలసిన శ్రీ వీరధర్మజ మాణికేశ్వరి మాత 92 వ జన్మదినోత్సవ కార్యక్రమం ఈనెల 10 వ తేదీ గురువారం ఆషాడశుద్ధ గురుపూర్ణిమ రోజు ఘనంగా నిర్వహిస్తున్నట్లు సూర్య నంది క్షేత్రం కార్యదర్శి శివయ్య స్వామి,ట్రస్ట్ సభ్యులు ఏవి మందిర్ బండి శివరాం రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 9 గంటలకు రుద్రాభిషేకం మరియు అమ్మవారి పాదపూజ సాయంత్రం ఏడు గంటలకు రథోత్సవ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.అమ్మవారి దర్శనానికై వచ్చే భక్తులకుఅన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అదేవిధంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో పగిడిమర్రి రోడ్డులో గల అమ్మవారి ఆశ్రమంలో కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు అమ్మవారి డోలారోహణ కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12:30 కు మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు వంటి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## "ప్రజా సంక్షేమ పథకాలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు డాక్టర్ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి



**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి ఆరోపించారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాలులో బిజెపి పార్టీ 11 సంవత్సరాల వికసిత్ మండల కార్యశాల సమావేశం నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షురాలు మంగ లావణ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టుతుందని హెచ్చరించారు. అవినీతి కుంభకోణాలతో రాష్ట్ర ప్రభుత్వం కొట్టుమిట్టాడుతుందని ఆయన అన్నారు. ఏ మాత్రం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా స్వార్థ రాజకీయాలతో, కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగత కుమ్ములాటలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని లక్ష్మీకాంతరెడ్డి ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై నిరంతరం బిజెపి పార్టీ పోరాటం చేస్తూ ఉద్యమాలు నడిపిస్తుందని ఆయన అన్నారు. ఎన్నికల వాగ్దానాలను పరిష్కరించేదాకా పోరాటం కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తామని ఆయన హెచ్చరించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో మండల స్థాయిలో, గ్రామ గ్రామాన, మున్సిపాలిటీలలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తప్పకుండా స్థానిక ఎన్నికలలో బిజెపి జెండా తప్పకుండా ఎగురుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అన్నిటిని ప్రజలలోకి తీసుకువెళ్లి విరివిగా ప్రచారం చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. మక్తల్ నియోజకవర్గం, అమరచింత మండల అభివృద్ధికి ఎంపీ డీకే అరుణమ్మ అనేక సంక్షేమ పథకాలను అమలు చేయుటకు నిధులను మంజూరు చేయుటకు ఏర్పాట్లు చేసిందని బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. న్యాయానికి, ధర్మానికి పోరాటం చేస్తున్న బిజెపి పార్టీని ప్రజలందరూ ఆదరిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలలో పెద్ద మార్పు వచ్చిందని తప్పకుండా రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని లక్ష్మీకాంతరెడ్డి ఆశా భావం వ్యక్తం చేశారు. బిజెపి కార్యకర్తలు అందరూ సైనికుల పనిచేసే గ్రామాలలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు నరాల నారాయణ, మేరువ రాజు,క్యామ భాస్కర్, పారుపల్లి సురేష్, భీమ్ రెడ్డి, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, నరసింహులు గౌడ్, రామకృష్ణ రెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేపల అభివృద్ధి కార్యాలయం పై చంద్రబాబు కేంద్రనికి లేక రాయడం సమంజసం కాదు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో చేపల ఉత్పత్తి మరియు ఉత్పధాకత ను పెంచడం ద్వారా మత్యరంగా సమగ్ర అభివృద్ధి మరియు దేశంలో ఆరోగ్యం అభివృద్ధి ఆర్థిక వ్యవస్థ, ఎగుమతులు, ఉపాధి మరియు పర్యాటక రంగాన్ని మెరుగు పార్చటం తో పాటు దేశం మొత్తం ఆర్థిక వ్యవస్థని వేగవంతం చేయడం కోసం ఏర్పాటు చేసిందే ఈ నేషనల్ ఫిషరీస్ డెవలప్ మెంట్ బోర్డు ఈ బోర్డు అప్పటి దేశ వ్యవసాయ మంత్రి శరత్ పవర్ హైదరాబాద్ లో ప్రారంభించినారు.ఇది ఒక్క ఆంధ్రప్రదేశ్ కోసం ఏర్పాటు చేసింది కాదు దక్షిణ భారత దేశం లో కూడా ఈ యొక్క చేపల ఉత్పత్తి పెంచాలి చేపల పరిశోదనా చెయ్యాలి అనే ఆలోచన తో హైదరాబాద్ లో ఏర్పాటు చేశారు కానీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు ఈ యన్ యఫ్ డీసీ బోర్డు ని అమరావతి కీ తరలించాలి అని కేంద్రం కీ లేఖ రాయడం సరికాదు తెలంగాణ లో కూడా ప్రాజెక్ట్ లు కట్టినారు, 40 వేల చెరువులు పునరుద్ధరణ జరిగింది ఈ రాష్ట్రంలో కూడా అధిక సంఖ్యలో ముదిరాజ్ మత్స్య కార్మిక కారులు ఉన్నారు.వారందరి సంక్షేమం కూడా ముఖ్యం కాబట్టి ఎట్టి పరిస్థితి లో ఈ బోర్డు ఆంధ్రప్రదేశ్ కు తరలించడం జరగరాదు.ఈ విషయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చేసుకోవాలని ఇట్టి విషయం లో కేంద్రం పైన వత్తిడి తెచ్చి చంద్రబాబు కుట్రలు అడ్డుకోవాలి, బనక చర్ల ద్వారా గోదావరి నీళ్లు, పోతిరెడ్డి పాడు ద్వారా కృష్ణ నీళ్లు తరలించే విధంగా ఈ బోర్డు ను కూడా తరలించడం దారుణం కాబట్టి ప్రభుత్వం స్పందించాలి. గవినోళ్ల శ్రీనివాస్ సామాజిక కార్యకర్త జి.సుభాష్ మాజి సర్పంచ్.(గడి ముంకన్ పల్లి.) గౌని శీను(ఎంనోనిపల్లి మాజి ఎంపీటీసీ) నారాయణ పేట్ జిల్లా మత్స్యపార్సామిక సంఘాల అధినేతలు పేర్కొన్నారు.

## గురుపౌర్ణమి రోజున శ్రీ కృష్ణ పరమాత్మ కే గురుపూజ చేయాలి - కృష్ణం వందే జగద్గురుమ్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** జులై 10 వ తేదీ రోజు గురు పౌర్ణమి పండుగను పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" మక్తల్ కమిటీ , మహబూబ్ నగర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా దామరగిద్ద మండల పరిధిలోని కంసాన్ పల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాల ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్ఞానము బోధించే వాళ్ళను గురువు అంటారు.. అలాంటిది ఏకంగా భగవద్గీత నే బోధించిన వ్యక్తి ని ఏమనాలి అంటే జగద్గురువు అనాలి. కాబట్టి ప్రపంచానికి అత్యుత్తమ భగవద్గీత జ్ఞానం అందించిన శ్రీకృష్ణుడి ని మాత్రమే జగద్గురువు అనాలి తప్ప ,ఇతరులు గురుపౌర్ణమి రోజు ఆరాధనకు అనర్హులు.గురుపౌర్ణమి రోజు గొప్ప జ్ఞానం ఇచ్చిన శ్రీకృష్ణ పరమాత్మ ని మాత్రమే జగద్గురువు గా భావించి పూజ చెయ్యాలి అని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- మఖ్తల్ కమిటీ, మహబూబ్ నగర్ కమిటీ ల అధ్యక్షులు, సభ్యులు ఈశ్వరయ్య,నాగ్యానాయక్,కృష్ణయ్య, తిరుపతయ్య, విష్ణు, మల్లేష్, సర్వజ్ఞ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8న జరిగే టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభలను విజయవంతం చేయండి.

### - జిల్లా కన్వీనర్ గోలి సుదర్శన్ రెడ్డి.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** టి యు డబ్ల్యు జె ( ఐ జె యు)నాగర్ కర్నూల్ జిల్లా నాలుగవ మహాసభలు ఈనెల 8 వ తేది ఉదయం 10:00 గంటలకు జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డు లోని రూబీ గార్డెన్ లో నిర్వహిస్తున్నాము. ఉదయం నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరిగే ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, శాసనమండలి సభ్యులు కూచుకుల్ల దామోదర్ రెడ్డి, శాసనసభ్యులు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి ,కూచుకుల్ల రాజేశ్వర్ రెడ్డి లు హాజరు కానున్నారని. మన యూనియన్ పెద్దలు విరహత్ అలీ( రాష్ట్ర అధ్యక్షులు) , కె.రామ్ నారాయణ (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) నగునూరి శేఖర్ (ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు), మధు గౌడ్(రాష్ట్ర కార్యదర్శి) హాజరవుతున్నారని. కావున జిల్లాలోని మన యూనియన్ మండల నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు, యూనియన్ సభ్యులు, అందరూ ఈ మహాసభకు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి



**పాలమూరు మెజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ గ్రామంలో ఆదివారం పండుగ సాయన్న జయంతిని ధర్మాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన గ్రామీణ క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పండుగ సాయన్న నవల రచయిత బెక్కెం జనార్ధన్ మాట్లాడుతూ దొరలు, భూస్వాములు,రజాకార్లకు వ్యతిరేకంగా ధర్మ పోరాటం చేసి ప్రజల ఆత్మగౌరవానికి ప్రతికగా పండుగ సాయన్న నిలిచాడని కొనియాడారు. పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను, ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెల్లాలని కోరారు. పది శాతం జనాభా లేని అగ్రవర్ణాల వారు రాజ్యాధికారం చేస్తుంటే తొంబై శాతం జనాభా కలిగిన బిసి,ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలు ఓటు యంత్రాలుగానే ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్, పండుగ సాయన్న సామాజిక సేవ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ, బీసీ ఉద్యమ నాయకులు మైత్రి యాదయ్య, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి బోల యాదయ్య, మండల అధ్యక్షుడు తుపాకుల చంద్రుడు, మండల ప్రచార కార్యదర్శి కోడూరు వెంకట్ రాములు పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకరణలో శ్రీ బంగారు మైసమ్మ తల్లి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట (డాక్) ఐబి బంగ్లా సమీపంలో 44వజాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో ఆషాఢ మాస ఉస్తావాలను ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఆదివారం అమ్మవారు శాకంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడం మాసం తొలి ఏకాదశి, శాకంబరి ఉత్సవముల మహోత్సవం, పునర్వసు కార్తె పురస్కరించుకొని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో ప్రత్యేకంగా శాకాంబరి దేవిగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజ, కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళా భక్తులు పంచామృత నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు గోనెల నరేందర్, మహేశ్వరి దంపతులు మాట్లాడుతూ పెళ్లయిన కొత్త జంటలకు వివాహమైన తర్వాత మొదటిసారి వచ్చే ఆషాడ మాసంలో అమ్మవారిని దర్శిస్తే సకల శుభాలు అందిస్తుందని ఎంతో విశ్వాసంతో పెళ్లయిన కొత్త జంటలతో పాటు, అనేక మంది భక్తులు అమ్మవారిని కొలుస్తూ ఉంటారనీ అన్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు జి. విజయ్ కుమార్ గౌతమీ ప్రియాంక దంపతులు, సభ్యులు మిద్దె నాగరాజు, బుక్క శివకుమార్, యాదగిరి, శ్రీశైలం, మహిళా భక్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిషవేదిశ్వరుడి ఆలయ రహదారిలో బ్రిడ్జి నిర్మాణం



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అల్వాన్ పల్లి సమీపంలో వెలసిన శ్రీ శ్రీ పరిషవేదిశ్వరుడి ఆలయానికి వెళ్లే దారిలో కూలిన రోడ్డు పై ఆదివారం సీసీ బెడ్ తో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ గత సంవత్సరం వర్షం ఎక్కువ పడడం వలన దేవాలయం వెళ్లే దారి కల్వర్టు బ్రిడ్జి కూలిపోవడంతో భక్తులకు చాలా ఇబ్బందిగా మారిందన్నారు. దీంతో దాతల సహాయంతో కొత్తగా కల్వర్టు నిర్మించి దానిపై సీసీ రోడ్డు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కైలాస్ జోహార్ కొత్తపల్లి యాదయ్య, శ్రీనివాసులు, ఆల్వాన్ పల్లి. మాజీ సర్పంచులు అంజమ్మ, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అనుగొండ గ్రామంలో బిజెపి మక్తల్ శాఖ ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు బి.కొండయ్య పాల్గొని మాట్లాడుతూ...శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయా సాధనకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించి మెజారిటీ స్థానాలు గెలవాలి అని దిశా నిర్దేశం చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు సోమశేఖర్ గౌడ్, కల్లూరి నాగప్ప, ప్రతాప్ రెడ్డి, చిట్యాల లక్ష్మణ్,భూత్పూర్ హన్మంతు, వన్నవాడ శ్రీకాంత్, నంబర్ రాములు, తిరుపతి, బ్యాటరీ రాజు ఆంజనేయులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మొహర్రం వేడుకలు



నవాబుపేట్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని పలు గ్రామాల్లో మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. వీర్లను ప్రత్యేకంగా అలంకరించి, దట్టీలు, పూలు సమర్పించి గ్రామాలలో ఊరేగించి ఉత్సవాలను హిందూ, ముస్లింలు కులమతాలకు అతీతంగా కలిసికట్టుగా నృత్యాలు చేస్తూ జరుపుకున్నారు. మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో ముస్లిం సోదరులు అందరికీ"షర్బత్"పానీయానీ పంచారు.

# ధర్మాపూర్ లో ఘనంగా పండుగ సాయన్న జయంతి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ మండలం ధర్మాపూర్ గ్రామంలో ఆదివారం పండుగ సాయన్న జయంతిని ధర్మాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని నిర్వహించినటువంటి గ్రామీణ క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పండుగ సాయన్న నవల రచయిత బెక్కెం జనార్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరలు భూస్వాములకు రజాకార్లకు వ్యతిరేకంగా ధర్మ పోరాటం చేసి ఆనాటి ప్రజల ఆత్మగౌరవానికి ప్రతికగా పండుగ సాయన్న నిలిచాడన్నారు. పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకొని పండుగ సాయన్న ఆశయాలను, ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందన్నారు. పది శాతం జనాభా లేని అగ్రవర్ణాల వారు రాజ్యాధికారం చేస్తుంటే తొంబై శాతం జనాభా కలిగిన బిసి,ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలు ఈరోజు కూడా ఓటు యంత్రాలుగనే ఉన్నారన్నారు. ఓట్లు మనవే సీట్లు మనవే అనే సిద్ధాంతాన్ని ఆచరణలోకి తెచ్చినప్పుడే రాజ్యాధికారం దిశగా అడుగులు పడతాయన్నారు. గ్రామ గ్రామంలో పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకొని ఓటు చైతన్యంతో మన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టకుండా ముందుకు వెళ్లాలన్నారు. అణిచివేతను, దోపిడిని, అన్యాయాన్ని ప్రశ్నించినప్పుడే పండుగ సాయన్న ఆశయాలను నెరవేర్చిన వాళ్ళమవుతమని తెలిపారు. పల్లెల్లోని పెత్తందారులను ఓటు ఆయుధంతో రాజకీయ సమాధి చేయాలన్నారు. బహుజన రాజ్యాధికారం దిశగా గ్రామాలలోని యువత బిసి ఎస్సి, ఎస్టీ వర్గాలన్నీ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్, పండుగ సాయన్న సామాజిక సేవ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ, బీసీ ఉద్యమ నాయకులు మైత్రి యాదయ్య, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి బోల యాదయ్య, మండల అధ్యక్షుడు తుపాకుల చంద్రుడు, మండల ప్రచార కార్యదర్శి కోడూరు వెంకట్ రాములు, గూడెం ఆంజనేయులు, మురళి, ఆలూరి ఆంజనేయులు, వాకిటి జంగయ్య, ఎం విజయ్ కుమార్ గౌడ్, పసుల నరేందర్, చింతకాయల లోకేష్, కొర్నే నవీన్, గూడెం కృష్ణయ్య, బక్కి నరేందర్, గూరకొండ తిరుపతయ్య, వాకిటి దయాకర్, బక్కి వెంకటేష్, బక్కి హరి, చింతకాయల వెంకట్ రాములు, బోల నవీన్, తుపాకుల కేశవులు, చింతకాయల గణేష్, తుపాకుల విజయ్, పోలీస్ శివశంకర్, పసుల నర్సిములు, వాకిటి చిన్న రాజు, గూరకొండ యాదయ్య, చింతకాయల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎరుకల ఆరాధ్య గురుదైవం ఏకలవ్యుడి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎరుకల ఆదివాసి సంఘం నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో ఎరుకల ఆరాధ్య గురుదైవం ఏకలవ్య జయంతి వేడుకలు నారాయణపేట జిల్లాలోని ఆదివాసి ఎరుకల ఏకలవ్య వారసులు నారాయణపేట జిల్లా ప్రధాన ఆస్పత్రి అప్పంపల్లి ఆవరణలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు వారి బంధువులకు అల్పాహారం వితరణ చేశారు.ఈ సందర్భంగా ఎరుకల సంఘం జిల్లా అధ్య క్షులు పాతపల్లి నరసింహ, ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడు తూ తెలంగాణ ప్రభుత్వం ఏకలవ్య జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని ఏకలవ్యుడు ఆదివాసి ఎరుకల జాతికి ఆదర్శంగా ఉంటూ గొప్ప గురుభక్తి, త్యాగము,పట్టుదల కలిగినవారని ఆయన జాతి కోసం చేసిన సేవలను భవిష్య త్ తరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా నాయకులు బాలకిష్టప్ప ఎంఈఓ రాములు , కన్మనూర్ రాజు రామకృష్ణ,రవికుమార్,ధన్వాడకాశప్ప ,బాలు,బాలస్వామి, జాజాపూర్ ఎల్లప్ప ,కోస్గి రవి కుమార్ పెద్దజట్రం వెంకటేష్ ,నిడుగుర్తిఆనంద్,చిన్నజట్రం బాలు,దామరగిద్ద అశో క్,పేరపల్ల భాగ్యమ్మ తదిత రులు పాల్గొన్నారు.

# బిజేపి ఆధ్వర్యం లో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి , బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజు నారాయణపేట పట్టణ అధ్యక్షుడు పోషణ వినోద్ అధ్యక్షతన పట్టణంలోని నూతన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన భారతీయ జనతా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి మరియు భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమలలో కార్యకర్తలను ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో విధాన్ దో నిశాన్ ఔర్ ధో ప్రధాన్ నహి చలేగా నహి చలేగా! నహి చలేగా!! అంటూ ఆరోజు ఆనాటి భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మంత్రిమండలి నుండి తన మంత్రి పదవిని తృణప్రాయంగా త్యజించి భారతీయ జన సంఘాన్ని ప్రారంభించి దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్మించి చలో కాశ్మీర్ అంటూ ఆ కాలంలోనే 370 ఆర్టికల్ వ్యతిరేక ఉద్యమానికి పునాది వేసిన శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాన్ని వారి వారసులుగా భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్షాల జోడి దానిని రద్దు చేసింది. ఇది వారి ఘన ఘనతవుతే , ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ చీకటి రోజులను వ్యతిరేకిస్తూ ఆమె ఆమె మంత్రిమండలిలో రక్షణ శాఖను నిర్వహిస్తున్న బాబు జగ్జీవన్ రామ్ ఆమె నిరంకుశ నియంతృత్వ ధోరణికి నిరసనగా తన మంత్రి పదవినికి రాజీనామా చేసి లోక నాయక్ జయప్రకాష్ నారాయణ పిలుపుమేరకు జనతా పార్టీలో చేరిన బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కూడా ఈ రోజే జరగడం కాకతాళీయమైనప్పటికీ అయినప్పటికీ ఆ మహానుభావుడు ఇద్దరి లక్ష్యం ఒకటే భారత ప్రజాస్వామ్య పరిరక్షణ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందు నామాజీ జిల్లా బిజెపి కోశాధికారి బిల్డర్ వెంకట రాములు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మిర్చి వెంకటయ్య మాజీ కౌన్సిలర్లు యాదగిరి నగేష్ గోపాల్ యాదవ్ బి రమేష్ పట్టణ ప్రధాన పట్టణ బిజెపి శాఖ ప్రధాన కార్యదర్శి నక్క సత్యనారాయణ వడ్డే దత్తు, పాండు మొగులప్ప యాదవ్ చేతన్, సీనియర్ బిజెపి నాయకులు ఇనాంధార్ సైదప్ప, అమ్మనూల చందు, కిరణ్ కుమార్ డగే, ఉమాకాంత్ బస్సు దే తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రోడ్డు పనులు ప్రారంభం



**కోస్గి మేజర్ న్యూస్ ( రూరల్ ) :** సీసీ రోడ్డు పనులకు భూమి పూజ కోస్గి మునిసిపాలిటీ లోని స్వామి వివేకానంద కూడలి నుండి మసాయపల్లి వరకు సి సి రోడ్డు పనులు మరియు విధిదీపాల స్తంభాల ఏర్పాటుకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోస్గి నుండి మసాయపల్లి మధ్యలో వేయబోయే ఈ రోడ్డు వలన విద్యార్థులకు మరియు ప్రజలకు ప్రయాణ దూరం తగ్గి సులభతరం కానుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోస్గి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెజ్జు రాములు స్థానిక నాయకులు ఫిరోజ్ మాస్టర్ శీను బాలరాజు వెంకట్ రాములు మోహన్ రెడ్డి అన్న కిష్టప్ప భీమిరెడ్డి శశివర్ధన్ రెడ్డి దోమ రాజా బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొహరం పండుగ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న - డీఎస్పీ నల్లపు లింగయ్య



నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : మొహరం పండుగ సందర్భంగా ఉట్కూరు టౌన్ లో పీర్ల ఊరేగింపు సందర్భంగా డిఎస్పి నల్లపు లింగయ్య బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు చేయడం జరిగింది. పీర్ల ఊరేగింపు సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. డీఎస్పీ తో పాటు మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ లాల్ ఉట్కూర్ ఎస్సై రమేష్ అన్నారు.

## దశదిన కర్మ లో పాల్గొని నివాళ్ళు అర్పించిన బిసి పొలిటికల్ చైర్మన్ రాచాలా యుగంధర్ గౌడ్



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం లక్ష్మిపురం గ్రామంలో...బీసీ పొలిటికల్ జెఏసి మదనాపూర్ మండల కన్వీనర్ దేశి నరసింహ యాదవ్ సతీమణి స్వర్గీయ శ్రీమతి మంజుల దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఈ కార్యక్రమంలో మదనాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పల్లెపాగ ప్రశాంత్, చర్లపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, మదనపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్ తదితరులుపాల్గొన్నారు.

## అమెరికాలో తెలంగాణ పోలీస్ కు గోల్డ్ మెడల్ గోల్డ్ మెడల్ సాధించిన పోలీస్ బుద్ధారం గ్రామవాసి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** అమెరికాలోని ఆల్బామాలో జరుగుతున్న వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ లో తెలంగాణ పోలీస్ పశువుల కృష్ణారావుకు గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన పశువుల కృష్ణారావు హైదరాబాదు డిజిపి ఆఫీసులో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ స్పోర్ట్స్ విభాగం తరపున అమెరికాలోని ఇండోర్ రోయింగ్ గేమ్ లో గోల్డ్ మెడల్ సాధించారు ఈ గేమ్ లో మొత్తం 80 దేశాల నుంచి దాదాపు 8500 మంది పాల్గొన్నారు 50 ప్లస్ విభాగంలో భారతదేశం నుండి ఇండోర్ రొయింగ్ గేమ్ లో కృష్ణారావు గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది ఈ మెడల్ రావడంతో దేశానికి రాష్ట్రానికి జిల్లాకు గర్వకారణమని సొంత గ్రామం అయినా బుద్ధారం స్నేహితులు గ్రామస్తులు అన్నారు ఫోన్ ద్వారా అతనికి అభినందనలు తెలిపారు

## చేపలు మృత్యువాత రూ.8లక్షల నష్టం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** కాలుష్యం కారణంగా దాదాపు రూ.8లక్షలు విలువ చేసే చేపలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లింగంపల్లిలో చోటుచేసుకుంది.మండల మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో చేపల పెంపకానికై ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కొలనులో గత సంవత్సరం నుంచి చేపలను పెంచుతున్నారు.కాగా ఇటీవల కాలుష్యం కారణంగా దాదాపు రూ.5లక్షల విలువచేసే చేపలు చనిపోగా,శనివారం మిగిలిన చేపలు రూ.3లక్షల విలువచేసే చేపలు మరణించినట్లు,నిర్వాహకులు తెలిపారు.

# ఆదర్శ రైతు వ్యవస్థను పునరుద్ధరించాలని ఎమ్మెల్యేకు వినతి.





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ రైతు వ్యవస్థను పునరుద్ధించాలని శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను అమ్రాబాద్, పదిర మండలాలకు చెందిన రైతులు ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు గతంలో ఆదర్శ రైతులుగా పనిచేసిన ఉమ్మడి అమ్రాబాద్ పదర మండలాల తెలంగాణ ఆదర్శ రైతుల సంఘ అధ్యక్షులు చిక్కుడు ఎల్ల స్వామి మరియు ఆదర్శ రైతుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ రైతుల వ్యవస్థను పునరుద్ధించాలని వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 2007 ఏప్రిల్ 1 స్వామి రంగనాథన్ ఆదర్శ రైతుల వ్యవస్థను స్థాపించడం జరిగినది తెలంగాణ రాష్ట్రంలో, అదేవిధంగా భారతదేశంలో 70% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉంటున్నారని, స్వామి రంగనాథన్ జాతీయ రైతు కమిషన్ను ఏర్పాటు చేయడం జరిగిందని. రైతులకు మెలకువలు సలహాలు సూచనలు ఇవ్వడానికి అదేవిధంగా రైతుల ఆత్మహత్యలు నివారించడానికి ప్రతి గ్రామంలో ఆదర్శ రైతును నియమించడం జరిగిందని, తెలియజేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వయవసాయం అనుబంధ రంగంలో రైతులకు చేదోడు వాదోడుగా ఉండేందుకు, రైతు ఆత్మహత్యలను నివారించాలనే ఉద్దేశ్యం మేరకు గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి 10వ ఎ తరగతి చదువుకున్న నిరుద్యోగ రైతులను ఆదర్శ రైతులుగా నియమించడం జరిగిందని. ఈ కమీషన్ గ్రామానికి ఒకరిని నియమించాలని సిఫారస్ చేసింది. ఈ సిఫారస్ ను తొలిసారిగా మన కాంగ్రెస్ ప్రభుత్వం 2007 అక్టోబర్ 1వ తేదిన 250 మంది రైతు కుటుంబాలకు ఒక ఆదర్శరైతు చొప్పున రెండు విడతల్లో దాదాపు 16 వేల మంది ఆదర్శ రైతులను రాష్ట్ర వ్యాప్తంగా నియమించినారు. ఆదర్శ రైతుల దినచర్యగా రైతులకకు మరియు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులకు మద్య అనుసందాన కర్తగా వ్యవహరించాలని ప్రతి నెల 3వ సోమవారం తప్పకుండా మండలాల్లో జరిగే మీటింగ్ల లకు హాజరు కావాలని సిఫారసర్ చేసినారని. ఇట్టి మీటింగ్ లో రైతులకు సంబందించిన సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావడమే కాకుండా అవసరమైన రైతులకు ఆదునిక వ్యవసాయం కొరకు శిక్షణ ఇవ్వడం ముఖ్య ఉద్దేశం.వ్యవసాయం మరియు అనుబంధ శాఖలమైన ఉద్యానవన శాఖ, వెటర్నరీ హార్టికల్చర్‌బీ ఫిషరీస్‌బీ చక్కెర రెవెన్యూ, వాణిజ్య బ్యాంకులు సహకార బ్యాంకులు, గ్రామీణభివృద్ధి, పంచాయతీ రాజ్ మార్కెటింగ్, ట్రాన్స్కో, ప్రకృతి విపత్తుల నిర్వహణ మరియు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు అమలులోను ఆదర్శ రైతులు పాలుపంచుకోవడం జరిగింది.ఆదర్శ రైతుల ద్వారా గ్రామాలలో రైతులకు తోడ్పాటునందించడమే కాకుండా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కృషి చేయడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వం ఆదర్శ రైతులందరూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అనే ఏకైక కారణంతో కల్వకుంట్ల చంద్రశేఖర్రావు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఈ వ్యవస్థను రద్దు చేయడం మూలంగా 16వేల మంది ఆదర్శరైతులు రోడ్డున పడ్డారని. ఎన్ని పోరాటాలు చేసినా మీరంతా కాంగ్రెస్ కార్యకర్తలు అని గత ప్రభుత్వం మాకు న్యాయం చేయలేదని. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆదర్శరైతు వ్యవస్థను పునర్దురిస్తామని మేనిఫేస్టోలో హామి ఇవ్వడం జరిగిందని. నేడు మన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరినందున ఆదర్శ రైతు వ్యవస్థను పునరుద్ధరించవలసిందిగా ఎమ్మెల్యేను కోరారు. ఆదర్శరైతు వ్యవస్థను రద్దు చేసిన తర్వాత రైతులను సమన్వయం చేయడం వారికి అవగాహన కల్పించడం ప్రభుత్వ పథకాలు చేరవేయడంలో వెనుకబడ్డామని.ఆదర్శ రైతు వ్యవస్థను మళ్లీ పునరుద్దరించిన యెడల ఈక్రింది ప్రయోజనాలు చేకూరుతాయమని మనవి చేస్తున్నామన్నారు. ప్రభుత్వానికి అన్ని విదాలుగా సహాయ, సహకారాలు అందించడం జరుగుతుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామాలలోని రైతాంగానికి అనుసంధాన కర్తగా పనిచేస్తుంది. ఆదర్శరైతు వ్యవస్థ ప్రభుత్వానికి మరియు రైతాంగానికి అనుసంధాన కర్తగా పనిచేస్తుంది.కాంగ్రె ప్రభుత్వం రైతు శ్రేయస్సే ముఖ్యంగా భావిస్తూ రైతు వెన్నంటి ఉండి, సాగునీరు, నిరంతర విద్యుత్ కల్పిస్తూ ఆదుకుంటున్నందున అంతే స్థాయిలో రైతులను సమన్వయం పరిస్తూ ప్రభుత్వం రైతులకు చేకూరుస్తున్న తీరుతెన్నులను వివరించుటకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించుటకు ఆదర్శ రైతు వ్యవస్థ బాగా పనిచేస్తుందని భావిస్తున్నాము. ఇది రైతులకు, ప్రభుత్వానికి మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌస్ అమ్మద్, పాండయ్య, రేణయ్య, మల్లయ్య, కృష్ణయ్య, మోహన్, వెంకటయ్య సాయిలు, ప్రతాప్, యాదగిరి, పర్తిలాల్, హనుమంతు, దివాకర్ ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఆదర్శ రైతు వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మరియు వ్యవసాయ శాఖ మంత్రితో చర్చికి వారి దృష్టికి ఉంచుతానని అదేవిధంగా మీకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

# కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు ఫీవర్

## - ఆస్పత్రుల పాలైతున్న విద్యార్థినిలు





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గల కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు ఫీవర్ వచ్చి, గత కొన్ని రోజులుగా హాస్టల్ పరిసర ప్రాంతంలో పరి శుభ్రత లేకపోవడంతో దోమల బెడద, పక్కన నూతన నిర్మాణ బిల్డింగ్ పనులు జరుగుతుండడంతో చెత్త కూడ క్లియర్ చెయ్యలేక,ముందే వాన కాలం సీజన్ కాబట్టి విష జ్వరాలు వస్తున్నాయి.ముఖ్యంగా సంబంధిత అధికారులు వారానికోసారి హాస్టల్ ను విజిట్ చేసి పిల్లలకి ఆహారం ఎలా ఉంది మేను ప్రకారం అందుతుందా ?అదేవిధంగా తాగే నీళ్ళు ఎలా ఉన్నవి అనే విషయాలు పరిశీలించాలి.కానీ పై అధికారులు ఎవ్వరు పట్టించుకోవడం లేదని విద్యార్థినుల తల్లి దండ్రులు వాపోతున్నారు.గత 15 రోజుల క్రితం వత్తు గుండ్ల గ్రామానికి చెందిన విద్యార్థిని కవిత కు డెంగ్యూ ఫీవర్ వచ్చి మహబూబ్ నగర్ లోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.ఆదివారం పదవ తరగతి చదువుతున్న హారిత అనే విద్యార్థిని కి ఫీవర్ రావడంతో అక్కడే హాస్టల్ దగ్గర కింద పడిపోయింది.ఈ విషయం తెలుసుకున్న వాళ్ల బాబాయ్ అక్కడకి చేరుకొని అక్కడనుం డి విద్యార్థిని ద్విచక్ర వాహనం పై జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో లేకపోవడంతో గత్యంతరం లేక ఓ ప్రవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు.వైద్యులు ఆ విద్యార్థి కి ట్రీట్మెంట్ చేస్తున్నారు.ఈ విషయమై స్థానిక ఎంపిడిఓ కు పోన్ ద్వారా వివరణ కోరగ స్పందించలేదు. అనంతరం తహసీల్దార్ తిరుపతయ్య కు మేజర్ న్యూస్ వివరణ కోరగా హాస్టల్ ను తనిఖీ చేసి సంబధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు.ముఖ్యంగా ఇక్కడ కెజిబివిలో పనిచేస్తున్న ఎస్ ఓ స్వాతి ఏ సమస్యను అడగాలన్న, పోన్ చేసినా పోన్ కూడా లిఫ్ట్ చేయదు అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
7 జులై 2025

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు, మండల సమన్వయ కమిటీ సభ్యులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి ఎక్కువ సీట్లలో సర్పంచ్, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని అడ్డాకుల ఉమ్మడి మండల సమన్వయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం అడ్డాకుల మండల పరిధిలోని చిన్నమునుగాల్ చెడ్, పెద్ద మునగాల్ చెడ్ లో పర్యటించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. మిగతా సమస్యలను ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, తూడి మేఘారెడ్డి ల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉమ్మడి అడ్డాకుల మండల సమన్వయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్‌రాం సేవలు ఎనలేనివి
## ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** దేశానికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఎనలేనివని మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రాం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ ,జగ్జీవన్ రామ్ స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని గుర్తుచేశారు. అనగారిన వర్గాల సంక్షేమానికి కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, , డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు ధర్మాపురం నరసింహారెడ్డి, గోవిందు యాదవ్, మహమ్మద్ ఖాజా, రాంచందర్, రాజు గౌడ్, యాదయ్య, రంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, అజీజ్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్గీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలి
## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులు
## అర్పించిన పార్టీ నాయకులు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ఆయన రాజకీయ జీవితం నేటి తరాలకు ఆదర్శవంతం అఖండ భారతదేశానికి తొలి దళిత ఉప ప్రధాని, సంఘసంస్కర్త ప్రముఖ స్వాతంత్ర యోధుడు డాక్టర్. బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలోని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు మహానీయుడికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు మధుసూదన్ బాబు పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధుడు సంఘసమస్కర్త సమతావధి ప్రజా నాయకుడు మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,డిటిడిసి నర్సింహులు,భాస్కర్ యాదవ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,ఎల్లప్ప,జమ్మిచేడు సురేష్,టిఎన్ఆర్ జగదీష్, తిమోతి, పటేల్ శ్రీనివాసులు,పాతపాలెం ఆనంద్ గౌడ్, మ్యడం రామకృష్ణ, ఇసుక పరుశరాముడు, నంబర్ నర్సింహులు,ఇమ్మనేయిల్, చేపల చిన్న,చిన్ని నాగరాజు,బంగి నవీన్,కృష్ణయ్య యాదవ్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు
## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా ప్రజులు భక్తి శ్రద్ధలతో ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వ హించారు.అనంత పద్మనాభ స్వామి ఆలయం, శివాల యాలు,దత్తాత్రేయ స్వామి దేవాలయాలూ భక్తులతో కిటకిటలాడాయి.పుణ్య స్నానాలు ఆచరించి ఉపవాస దీక్షలు చేపట్టారు.ఈ రోజు చేపట్టిన ఉపవాస దీక్షలు సోమవారంవిరమిస్తారు.కాగా తొలి ఏకాదశి సందర్భంగా నారాయణపేట పట్టణంలోని అనంత పద్మనాభ స్వామి ఆలయంలో బిజెపి నాయకు లు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ప్రజలకు అంతా మేలు జరగాలని ప్రార్థించారు.

# జర్నలిస్టులా పోరాట పటిమ ప్రశంసనీయం

**- కొల్లాపూర్ తో పాటు రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇండ్ల కోసం మరోసారి సీఎం దృష్టికి తీసుకు వెళ్తాం**

**- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బసవ పున్నయ్య**




**కొల్లాపూర్, మేజర్ న్యూస్:** కొల్లాపూర్ లో రెండు వారాలుగా పోరాట పటిమ ప్రదర్శిస్తూ ఇండ్ల స్థలాల కోసం ఉద్యమిస్తున్నారు. మీకు అండగా టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు. ఆదివారం కొల్లాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ జిల్లా అధ్యక్షులు రామచంద్రం తాలూకా కన్వీనర్ జలకం మద్దిలేటి జిల్లా నాయకులు మల్లికార్జున సాగర్ సీనియర్ జర్నలిస్టులు బి కురుమయ్య కారంగి గోవిందు కళ్లెపు భాను ప్రకాష్ రామకృష్ణ కేశవులు నరేష్ రాము మల్లేష్ దీక్షలు ప్రారంభించారు ఈ దీక్షలకు సంఘీభావంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బసవ పున్నయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బసవ పున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్య గత 40 ఏళ్ల నుండి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణలో ఈ సమస్య పరిష్కారం కోసం చిట్టచివరి వరకు ఉద్యమాలు చేపట్టిన ఘనత టిడబ్ల్యూజేఎఫ్ సంఘానిదేనన్నారు 35 సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ లో 10 ఏళ్ల నుండి తెలంగాణలో జర్నలిస్టుల సమస్యల పట్ల పరిణామాలు ఎదుర్కొంటుందన్నారు. రాష్ట్రంలో జిల్లాలలో నియోజకవర్గాలలో మండలాలలో మండల కేంద్రాలలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తాం అని చెప్పి గతంలో ఉన్న ప్రభుత్వాలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రకటించాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్న కొంత మిగతా వాటిపై న్యాయపరమైన అంశాలు అడ్డంకిగా ఉన్నందున వాటిని చేదించే విషయంలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. అప్పటివరకు చూస్తూ కూర్చోవాల్సిన అవసరం లేదన్నారు. మన ఆందోళన పోరాటాల ద్వారా ప్రజా ప్రతినిధులకు స్థానిక అధికారులకు రాష్ట్ర అధికారులకు దృష్టికి తీసుకుపోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 11 జీవోలలో ఉన్న వాటిలో 31, 32, 33, జీవోల ఆధారంగా ఇండ్ల స్థలాలు ఇవ్వమంటున్నాం. నేను ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు లక్షల ఎకరాల భూము లు బ్యాంకు రుణాలు వస్తున్నారని కొన్ని రోజుల క్రితం 15 లక్షల కోట్ల రూపాయలు అంబానీ ఆదాని మాల్యాలకు ఉచితంగా దానం చేస్తున్నారన్నారు. కానీ ఒక్క పేదవాడు 150, 70 గజాల స్థలం తల దాచుకోవడానికి ఇమ్మంటే మాత్రం నాయకులకు చేతులు రావడం లేదన్నారు. లక్షల కోట్లు సంపాదించుకోవడానికి వారు స్థలాలు అడుగుతున్నారు. తలదాచుకోవడానికి మనం కొంత భూమిని అడుగుతున్నాం. ఈ విషయంలో ప్రభుత్వంతో రాజీ పడేది లేదని తెలిపారు. ముఖ్యమంత్రి దృష్టికి పలుమార్లు ఈ విషయాలను తెలియజేయమన్నారు. కొల్లాపూర్ నాగర్ కర్నూల్ తో సహా రాష్ట్రంలోని జిల్లాలు మండలాలు నియోజకవర్గ కేంద్రాల లో జర్నలిస్టుల న్యాయమైన ఇండ్ల స్థలాల విషయంపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి మరో మారు తీసుకువెళ్తామన్నారు జర్నలిస్టుల సమస్యల కోసం తెలంగాణ న్యాయశాఖ ఇప్పటికే కోర్టులో రివ్యూ పిటిషన్ వేసిందని టిడబ్ల్యూజేఎఫ్ సంఘం ఆధ్వర్యంలో కోర్టులో న్యాయ పరాటాలు చేస్తున్నాయన్నారు. అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డుల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసులు దృష్టి కూడా తీసుకువెళ్లేమని రైల్వే పాసుల కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని చాలా సందర్భాల్లో కలిసి మెమొరండాలు ఇచ్చామని జర్నలిస్టుల పక్షాన ధర్నాలు చేపట్టామని నిరంతర పోరాటాలు చేస్తూ వస్తున్నామని పోరాటాలు చేయక తప్పదని పోరాటాలతోనే సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేద్దామని వారు తెలిపారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ రాజశేఖర్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ లో మాట్లాడుతూ జర్నలిస్టులో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని 12 రోజులుగా దీక్షలు చేయడం జర్నలిస్టులు ఐక్యతకు నిదర్శనం అన్నారు కొల్లాపూర్ దీక్షలు చేస్తున్న జర్నలిస్టులు అంశం గురించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లిందని త్వరలో జర్నలిస్టులకు మేలు జరుగుతుందని తెలిపారు పోరాటాల ద్వారానే పరిష్కారం లభిస్తుంది అన్నారు ఇళ్ల స్థలాల మంజూరుకై కొల్లాపూర్ జర్నలిస్టులు టి డబ్ల్యూ జేఎఫ్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలను స్ఫూర్తిగా తీసుకొని కార్యనిర్వాహన రూపొందించుకొని రాష్ట్రంలో కూడా ఉద్యమించేందుకు మేము కూడా సిద్ధమవుతున్నామన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధులు జర్నలిస్టులే : గౌడ సంఘం జిల్లా నాయకులు చందన్ గౌడ్ ప్రముఖ న్యాయవాది నిరంజన్ మాదిగల ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు కారంగి నరసింహ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ డివిజన్ ఉపాధ్యక్షులు స్వామి ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి ఏదుల రాముడు జిల్లా నాయకులు పుట్టపాక రాము పట్టణ అధ్యక్షులు సంకటి కురుమయ్య ప్రధాన కార్యదర్శి బాలయ్య ఆదివాసి సాలిడ్ సంస్థ ప్రతినిధి మహేష్ లు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పట్టణ జర్నలిస్టులు చేస్తున్న సేవలను గుర్తింపుగా కోరే చిన్న కోరిక ఇండ్లు ఇండ్ల స్థలాల పంపిణీ విషయంలో పాలకులు చేస్తున్న నిర్లక్ష్యం దారుణమని వారు అన్నారు. సమాజంలో జరుగుతున్నటువంటి సమస్యలను పాలకుల దృష్టికి తీసుకు వెళ్లడంలో కానీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడంలో గాని జర్నలిస్టులు ప్రముఖ పాత్ర వహిస్తున్నారని అట్టివారికి ఇండస్థలాలు మంజూరు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం తగదాన్ని వారు అన్నారు నిస్వార్థంగా ప్రజలకు ప్రభుత్వానికి సేవలు అందిస్తున్న జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం వారిని దీక్షలా దాకా తీసుకువచ్చి రోడ్డుపై ఉంచడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని వారు అన్నారు జర్నలిస్టులు ఎన్నో ప్రయాసలకు లోన్అవుతూ చాలా దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ప్రభుత్వ పథకాలను ప్రజలకు వర్తింపజేసి నట్లే ప్రభుత్వనికి ప్రజలకు సేవలు చేస్తున్న జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

## హరికథను ప్రోత్సహించి కళాకారులను ఆదుకోండి

**- హరికథా గాయకుడు కాశీ విశ్వనాథ్**




**పాలమూరు మేజర్ న్యూస్:** హరికథా గానం కేవలం వినోదానికే కాకుండా సాంస్కృతిక వారసత్వాన్ని, నైతిక విలువలను పెంపొందిస్తుందని,ఈ కళ ను ప్రోత్సహించి, ప్రాణం పోసి కళాకారులను ఆదుకోవాలని హరికథా బిరుదాంకితుడు, రేడియో ఆర్టిస్ట్ గద్వాల కాశీ విశ్వనాథ్ భాగవతార్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తువ్వగుట్ట లోని బసవ భవన్ లో పట్టణ వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 'మహాత్మా బసవేశ్వరుడి జీవిత చరిత్ర'ను హరికథా రూపంలో ఆయన గానం చేసే ముందు మాట్లాడారు. హరికథ ద్వారా భక్తి, దైవత్వం, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి అంశాలను కూడా ప్రజల్లోకి తీసుకువెళ్ళగలుగుతామని ఆయన అన్నారు. బసవేశ్వరుడి ఆశయాలు, ఆచరణలు సమాజానికి గొప్ప సందేశమని రెండు గంటల పాటు మధుర గానంతో, నృత్యరూపకంగా అభినయించారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఆవిటి శంకర్ లింగం సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పోకల శివుడు అధ్యక్షత వహించగా, గౌరవాధ్యక్షుడు వజ్రలింగం, పోకలు నాగభూషణం, జాజిమి చంద్రశేఖర్, సీని నిర్మాత భద్రినాథ్, పోకల మల్లేష్, నాగేష్, రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**- ఘన నివాళులర్పించిన బిజెపి నాయకులు.**



గద్వాల టౌన్ మేజర్ న్యూస్: భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, విద్యావేత్త, ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి సందర్భంగా డికె. బంగ్లాలో బిజెపి పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో డాక్టర్. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ మాట్లాడుతూ...ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండరాదని, ఆర్టికల్ 370 వెంటనే రద్దు చేయాలనే ఉద్యమ క్రమంలో 1953 జూన్ 23వ తేదీన బలిదానం కావడం జరిగిందని తెలిపారు. గొప్ప జాతీయవాద నాయకుడు, భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన కలలు కన్న ఏక్ భారత్ మరియు శ్రేష్ఠ భారత్ ను ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నర్సింలు ,జిల్లాఐటీ సెల్ కన్వీనర్ చిత్తారికిరణ్,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు, బిజెపి సీనియర్ నాయకులు ఢిల్లీవాల కృష్ణ, మోహన్ రెడ్డి,వాసు,అశోక్,నరసింహ గౌడ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## గోరింటాకు వలన అందం ఆరోగ్యం



**పాలమూరు మేజర్ న్యూస్:** గోరింటాకు పెట్టుకుంటే అందం, ఆరోగ్యం పొందుతామని వీరశైవ లింగాయత్ లింగ బలిజ మహిళా నాయకురాల్లు అవిటి ప్రశాంతి,సుమిత్రా శెట్టి, పోకల భార్గవి లు అన్నారు. ఆషాడ మాసం సందర్భంగా స్థానిక తువ్వగుట్ట లోని బసవ భవన్ లో జరిగిన గోరింటాకు మహోత్సవం కార్యక్రమంలో మహిళలు గోరింటాకు పెట్టుకుని వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ, గోరింటాకు చేతులకు పెట్టుకోవడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయని, ఉష్ణాన్ని లాగేసి చలువ చేస్తుందని, ఆకు రసం నాడుల ద్వారా గర్భాశయానికి చేరి దోషాలు తొలగి ఆరోగ్యంగా ఉండొచ్చని అన్నారు.అందుకే కుల మత భేదాలు లేకుండా మహిళలందరూ గోరింటాకు పెట్టుకుంటారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాజిమి అనిత, కాత్యాయని,గౌరమ్మ మహిళలు పాల్గొన్నారు.

## రైతుల పొలాల్లో గుప్తనిధుల కోసం తవ్వకాలు. ఆందోళన చెందుతున్న రైతులు.



**కోడేరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎత్తంగట్టు దగ్గర వట్టెల బాలస్వామి,తిరుపతయ్య గార్ల పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్త నిధులు కోసం వారి భూమిలో తవ్వకాలు చేయడంతో చుట్టుపక్కల ఉన్న రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇట్టి విషయంపై స్థానిక పోలీసులు విచారణ జరిపి గుప్త నిధుల కోసం పంట భూమిని తవ్వి నవారిని శిక్షించాలని రైతులు వాపోయారు. అయితే గత రెండు రోజుల క్రితం ఎవరో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు చుట్టుపక్కల ఉన్న పొలాల్లో తిరిగి చూడడం వలన వారిపై అనుమానం ఉందని స్థానిక రైతులు అంటున్నారు.అయితే వారిలో ఒకరు ఈ గ్రామానికే చెందిన వారే ఉన్నారని రైతులు అంటున్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితుల కుటుంబ సభ్యులకు అందజేశారు. జంపల్లి జంగయ్య కు30వేలు చెక్కు, దండుగుల కవిత కు 19వేల ఐదు వందల రూపాయల చెక్కు సీఎం సహాయనిధి నుండి మంజూరు కావడంతో పంపిణీ చేసినట్లు నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దున్న భాస్కర్, దస్తగిరి, పల్చ జంగయ్య గౌడ్, మోటాపురం ఆంజనేయులు, శేషిరెడ్డి, రామాంజన్, అంజారెడ్డి, బాలకిష్టయ్య గౌడ్, మార్చాల శ్రీశైలం, పోలె రవి ఆదిరాల యాదయ్య తదితరులు ఉన్నారు.

## వనపర్తిలో శ్రమదానంతో ఆదర్శంగా నిలిచిన ఏబీవీపీ బీసీ హాస్టల్లో శుభ్రత కార్యక్రమం నిర్వహణ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** జాతీయ విద్యార్థి దినోత్సవం మరియు ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వనపర్తి శాఖ ఆధ్వర్యంలో, స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ (ఎస్ఎఫ్ డి) విభాగం ద్వారా వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ సంక్షేమ హాస్టల్‌లో శ్రమదాన కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హాస్టల్ పరిసరాల్లో పేరుకుపోయిన మలినాలు, ప్లాస్టిక్, పొగడ లేకుండా పెరిగిన గడ్డి, ముళ్ళ మొక్కలు వంటి అపరిశుభ్రతను తొలగించడం ద్వారా హాస్టల్‌కు శుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ: "ప్రభుత్వ హాస్టల్లో నివసించే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో శ్రమదాన కార్యక్రమం చేపట్టాం. శుభ్రత మన జీవన శైలిలో భాగం కావాలి. యువత మారితే సమాజం మారుతుంది అనే సందేశం ఇవ్వాలనే లక్ష్యంతో ఏబీవీపీ పనిచేస్తోంది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సేవా దృక్పథంతో పాల్గొనడమే కాక, హాస్టల్ సమస్యల పరిష్కారానికి తమ స్థాయిలో కృషి చేస్తామని ఏబీవీపీ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బంటి, నితిన్, ఉమా, రామ్ చరణ్, ఆంజనేయులు, చరణ్, సాయి, రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి గోశాలకు గోవుల తరలింపు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పేదలకు తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించేందుకు తరలివచ్చిన భక్తజనం స్వామివారికి కానుకల రూపేనా సమర్పించిన కోడెదూడలను ఆదివారం హన్వాడ మండలం చిన్నదర్పల్లి లోని శ్రీలక్ష్మి గోశాలకు 5 గోవులను తరలించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, పాలకమండలి సభ్యులు భాస్కరాచారి, గౌని రాము, చక్రవర్ధన్ రెడ్డి, అర్చకులు శ్రీనివాసులు, గోవుల కాపరి నాగరాజు, భక్తులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి ఆలయంలో కురుమూర్తి భజన మండల సభ్యులు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడి ఆలయంలో స్వామివారి అఖండ హరినామ సంకీర్తనలను మండలంలోని కురుమూర్తి గ్రామానికి చెందిన శ్రీ వీరాంజనేయ భజన మండలి సభ్యులు ఆలపించారు. 19 సంవత్సరాలుగా స్వామివారి అఖండ హరినామ సంకీర్తనలను ఆలపిస్తున్నామని భజన మండల సభ్యులు తెలిపారు.తిరుమల వెంకటేశ్వర సన్నిధిలో హరినామ సంకీర్తనలను ఆలపించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని వీరాంజనేయ భజన సభ్యులు తెలిపారు.స్వామివారి సంకీర్తనలను ఆలపించిన వారిలో హరినాథ్ జి, తిరుపతయ్య గౌడ్ ,భాస్కర్, రాములు, చంద్రన్న, నరేందర్ జి ,అనిల్, సందీప్, రవి లు ఉన్నారు.

## కర్రెమ్మ గుడి దగ్గరమన జాతి జెండానే మన ఆత్మ గౌరవ పతాకంగా గ్రామ గ్రామాన నిలబెడుదాం:



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగస్వామ్యులైనందుకు గర్వపడదాం జాతి సమగ్ర అభివృద్ధికి పాటుపడుదాం ఈరోజు వనపర్తి పట్టణంలో కర్రెమ్మ గుడి దగ్గర కుల పెద్దలు మాదిగ ప్రజలకు సమావేశానికి ముఖ్యఅతిథిగా టైగర్ జంగయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇన్చార్జి పాల్గొని మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయడంలో భాగంగా వనపర్తి లోని మాదిగ కులస్తులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల ఇన్చార్జి గంధం గట్టయ్య మాదిగ, ఏర్పాటు చేశారు. 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానం, సాధించిన విజయాలు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలు అలాగే ప్రస్తుతం జులై 7న జరగబోయే జెండా ఆవిష్కరణల కార్యక్రమం చేయడం గురించి ప్రజలతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గద్వాల కృష్ణ మాదిగ,ఎం ఈ ఎఫ్ జాతీయఉపాధ్యక్షులు కేశవులు మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు గంధం విజయ్ మాదిగ,కొమ్ము చెన్నకేశవులు మాదిగ,ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన మొహర్రం వేడుకలు .... పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్సై తిరుపాజి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో 10 రోజులపాటు జరిగిన మొహ ర%శీ% వేడుకలు ఆదివారం పీర్ల సవారీలతో ఘనంగా ముగిశాయి. మొహరం సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున అగ్నిగుండం ఘనంగా నిర్వహించారు. అగ్నిగుండాన్ని భక్తుడు ఖాజా ఎర్రటి నిప్పులలో కాలినడకతో నడవడం జరిగింది. భక్తులు వేల సంఖ్యలో తిలకించారు. అదే విధంగా కిలగట్టు క్షేత్రం పైన ఏర్పాటుచేసిన బీబీ ఫాతిమా పీరును దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు మొక్కుకున్న కోరికలు నెరవేరడంతో బంగారు ఆభరణాలు ,వెండి గొలుసులు సమర్పించారు. వచ్చిన భక్తులు ఈసారి వేల సంఖ్యలో గొర్రెలు ,పొట్టేళ్లతో కందుర్లు చేయడం జరిగింది. సాయంత్రం గ్రామంలో ఏర్పాటు చేసిన పీర్లను సవారీలతో ఊరేగింపు తీసి గ్రామ సమీపంలో ఉన్న కొండ చెరువులో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పది రోజులపాటు ఎస్సై తిరుపాజి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## హిందూ సమాజం సంఘటితం కావాలి.. ఆర్.ఎస్.ఎస్. పాలమూరు విభాగ్. కార్యవాహ. రాము.

**వెల్దండ మేజర్ న్యూస్ :** హిందూ సమాజం సంఘటితం కావలసిన అవసరం ఎంతైనా ఉందని. ఆర్.ఎస్.ఎస్ పాలమూరు విభాగ్ కార్యవాహ పత్తికొండ రాము అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బ్రహ్మగిరి ఆలయంలో ఆర్.ఎస్.ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో. గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హిందూ ధర్మాన్ని విచ్ఛిన్నం చేసేందుకు. సంఘవిద్రోహసిక్తులు. కుట్ర పన్నుతున్నారని. వాటి అన్నిటిని తిప్పికొట్టే బాధ్యత మన హిందూ సమాజానిది అని. ఆయన అన్నారు. వచ్చే అక్టోబర్ నెలలో ఆర్ఎస్ఎస్100. సంవత్సరాల. శత జయంతి ఉత్సవాలు. జరుగుతాయని అందుకోసం హిందూ బంధువులంతా. ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు సన్నద్ధం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో. లక్ష్మీనారాయణ. వేణుగోపాల చారి. రాజ్ కుమార్. చిందం కృష్ణయ్య. విజేందర్ రెడ్డి. తాటికొండ కృష్ణారెడ్డి. నక్కెర కంటి శ్రీనివాసులు. శ్రీధర్.తంబాలు. రాజేందర్ రెడ్డి. పాండు. దేవేందర్. ఉమేష్. సంతోష్. రమేష్. అనిల్. మల్లేష్ పాల్గొన్నారు.

## భక్తులకు పరవశింపజేసిన లొద్ది మల్లయ్య

**అటవీ శాఖ అధికారుల ఆంక్షలు- ఏడాదిలో తొలి ఏకాదశిన దైవ దర్శనం**



**లింగాల, మేజర్ న్యూస్:** పులుల సంరక్షణ, అటవీ జంతువుల సంచారం పెరిగిందనె నేపంతో అటవీ శాఖ అధికారుల ఆంక్షలు నడమ బల్మూరు మండల పరిధిలోని దట్టమైన నల్లమల్ల అటవీ ప్రాంతంలో వింత లోయ లొద్దిలో వెలిసిన మల్లన్న స్వామిని ఆదివారం తొలి ఏకాదశి పురస్కరించుకొని భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. లొద్ది మల్లయ్య గుడిని ప్రతి ఏటా తొలి ఏకాదశి రోజు మాత్రమే భక్తులకు దర్శించే అవకాశం ఉంటుంది. మన్ననూర్, కొండనాగుల ద్వారా వేరు వేరు మార్గాల ద్వారా భక్తులు కాలినడకన నల్లమల అభయారణ్యంలో వెలిసిన లొద్ది మల్లయ్య దైవదర్శనానికి తరలి వెళ్లారు.లొద్ది మల్లయ్య సరస్సు ముందు ఉన్న ఒక గుహ లోపల చిమ్మచీకట్ల మధ్యన వెలుగునిస్తూ శివలింగం కనిపిస్తుంది. ఇదే ఈ ఆలయ విశిష్టతగా భక్తులు చెప్తుంటారు. ఆలయ ప్రాంగణంలో పెద్ద బండరాయిపై గుండం ఉంటుంది. గుండంలో స్నానం చేసి ఉత్తరం వైపు మళ్లి స్వామి దర్శనం చేసుకున్నారు.ఈ లొద్దిలోని పైనుండి కిందికి పారే జలధారల భక్తులను పరవశింపజేసాయి.గుండం వద్ద స్నానమాచరించి తడి బట్టలతో దైవ దర్శనం చేసుకుంటే పాపాలు తొలిగిపోయి, బుద్ధి సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం.మండలంలోని బాణాల నుండి 12 కి.మీ. నడక మార్గం ద్వారా వచ్చే వారు 30 అడుగుల ఎత్తు ఉండే ఇనుప నిచ్చెన ఎక్కవలసి ఉంటుంది. ఇది కొంచెం కష్టమైన పనైనా ప్రకృతి ప్రేమికులు,సాహస యాత్రికులు, శివ భక్తుల దైవచింతనతో కూడిన ఓం నమశ్శివాయ పంచాక్షరి నినాదాలతో అడవి ప్రతిధ్వనిస్తుండగా వారికి పెద్ద సాహసంగా అనిపించదు. పుణ్యక్షేత్రాల్లో లొద్ది మల్లన్న ఆలయాన్ని పవిత్రంగా భావిస్తారు. కాబట్టి ప్రకృతి సౌందర్యం కలిగిన లొద్ది మల్లయ్య గుడికి ఏటేటా భక్తుల సంఖ్య వేళల్లో పెరుగుతూ పోతుంది. ఈ జాతరకు వెళ్లడం పెద్ద సాహసమే అయినా చాలామంది మల్లయ్య దర్శనానికి తరలి వెళ్లి దారిలో నల్లమల అందాలు, జలపాతాలు, అరుదైన వన్యప్రాణులు, లొద్దిలో మల్లయ్య స్వామిని చూసి పరవశించిపోతారు. అయితే ఏడాదికి కేవలం తొలి ఏకాదశి ఒకరోజు మాత్రమే లింగ రూపంలో భక్తులకు దర్శనమిచ్చే భాగ్యం కూడా ఫారెస్ట్ అధికారులు పులుల సంరక్షణ పేరిట భక్తులకు ఆంక్షలు విధిస్తూ ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే అనుమతి భక్తుల అనుమతిచ్చారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా దైవ దర్శనానికి అనుమతినిస్తూ ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

## మండలంలో తొలి ఏకాదశి పర్వదిన పూజలు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆషాడ మాసంలో వచ్చే తొలి ఏకాదశి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ గెల్వలాంబ మాత శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆంజనేయస్వామి శివాలయాలతో పాటు అన్ని గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిండి చింతపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి శివాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## రామాలయంలో ఘనంగా తొలి ఏకాదశి పర్వదిన పూజలు



**లింగాల, మేజర్ న్యూస్:** ఆషాఢమాసంలో వచ్చే మొదటి ఏకాదశి అయిన తొలి ఏకాదశి పర్వదినాన్ని ఆదివారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రమైన లింగాలలో ఎంతో ప్రశస్థిగల పురాతన శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ రీతిలో తులసి దళాలతో పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ ఏకాదశి నుంచే పండుగలన్నీ మొదలవుతాయి కాబట్టి దీన్ని తొలి పండుగ అని, తొలి ఏకాదశి అనీ ఆలయ ప్రధాన అర్చకులు దారూరి రామాచార్యులు పండుగ విశిష్టతను వివరించారు. ఈరోజు నుంచి నాలుగు నెలలపాటు విష్ణుమూర్తి పాల కడలి మీద నిద్రిస్తాడని కాబట్టి శయన ఏకాదశిగా కూడా పిలుచుకుంటారని తెలిపారు. ఏడాదిలో వచ్చే 24 ఏకాదశిలలో ఈరోజు మొదటిదని విష్ణుమూర్తి అనుగ్రహం కోసం భక్తులు ఉపవాస దీక్షను స్వీకరిస్తారని వివరించారు. భక్తులు విష్ణు సహస్రనామ పారాయణాన్ని చేశారు.

## అమ్రాబాద్ మండల కేంద్రాన్ని అభివృద్ధి చేస్తాం.

### మండల కేంద్రంలో యుద్ధ ప్రాతిపాదికన రోడ్డు విస్తరణ పనులు.

**రోడ్డు విస్తరణ, డ్రైనేజ్, సెంట్రల్ లైటింగ్, సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం.**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. అమ్రాబాద్ మండల కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో స్థానిక ప్రజలు సహకరించాలని కావాలని కొంతమంది రోడ్డు విస్తరణ పనులకు అభివృద్ధికి అడ్డుపడితే ప్రజలు చట్టం తన పని తాను చేసుకోబోతుందన్నారు. స్థానిక ప్రజలకు ఎవరికి నష్టం జరగనివ్వకుండా ప్రజలందరూ సహకరించాలని మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. అమ్రాబాద్ మండల మండల కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకే కృషి చేయడం జరుగుతుందన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి పర్వదినం.



**పదర. మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో ఆదివారం నాడు తొలి ఏకాదశి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పదర. వంకేశ్వరం. మారడు గు. ఇప్పలపల్లి. మద్దిమడుగు తదితర శివాలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి శివపార్వతులను దర్శనం చేసుకున్నారు. దీంతో ఈ ప్రాంతమంతా శివ నామస్మరణం తో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవాలయాలలో ఘనంగా తొలి ఏకాదశి పూజలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి సందర్భంగా మండల పరిధిలో పలు గ్రామాల ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో దేవాలయాల దగ్గరికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగపూర్ గ్రామంలో ఉన్న శివాలయం లో, తల్పనూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు పూజలు నిర్వహించారు. గొల్లపల్లి గ్రామ శివారులో గల శ్రీ వైకుంఠ ఆశ్రమం దగ్గర ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లా నుండి భారీగా వచ్చిన భక్తులు ఏకాదశి సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తూ భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమం నిర్వహించారు.

# పెంపుడు జంతువుల పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలి

- ప్రపంచ జూనోసిస్ దినోత్సవం జంతువుల నుండి వ్యాపించే వ్యాధులపై అవగాహన,
- జంతువుల నుండి మనుషులకు వ్యాపించే వ్యాధులపై అప్రమత్తత అవసరం,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ,మేజర్ న్యూస్:** జూనోసిస్ వ్యాధుల నివారణే మన ఆరోగ్య రక్షణకు కీలకం, పెంపుడు జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే భయంకరమైన వ్యాధులు రాకుండా ఉండేందుకు, జంతువుల యజమానులు వాటికి టీకాలు వేయించాలని, జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించటమే జునోసిస్ డే ప్రధాన ఉద్దేశమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఆదివారం ప్రపంచ జూనోసిస్‌డే ను పురస్కరించుకుని ఆదివారం నాగర్ కర్నూల్ పశుసంవర్ధక శాఖ అధికారి కార్యాలయంలో రేబీస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ జూనోసిస్ దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 6న జరుపుకుంటమని, జూనోసిస్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. సమాజంలో చాలా మందికి పెంపుడు జంతువులపై అమితమైన ప్రేమ ఉంటుందని, ఇంట్లో కుటుంబ సభ్యుల తరహాలోనే ప్రేమాభిమానాలతో పెంచుకుంటారని, పెంపుడు జంతువులకు చిన్నపాటి హాని జరిగినా విలవిల్లాడిపోతారు. కానీ ఆ జంతువుల పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే అవి ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతాయని ప్రతి ఒక్కరూ ఈ విషయాలను గమనించాలని కలెక్టర్ సందర్భంగా కోరారు. జూనోసిస్ వ్యాధులు జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులు. వీటిలో రేబిస్, బర్డ్ ఫ్లూ, స్వైన్ ఫ్లూ వంటివి ఉన్నాయని, జంతువుల పట్ల జాగ్రత్తగా ఉండటం, పరిశుభ్రత పాటించడం, టీకాలు వేయించడం ద్వారా జూనోసిస్ వ్యాధులను నివారించవచ్చుననీ, ప్రజారోగ్యాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, జూనోసిస్ వ్యాధుల గురించి అవగాహన పెంచుకోవాలని కోరారు. జిల్లా యంత్రాంగం ఈ వ్యాధుల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటుందని, ప్రజల సహకారం కోరారు. కుక్కల ద్వారా వ్యాప్తిచెందే అతిభయంకర వ్యాధి రేబీస్ అని తెలిపారు. యాంటీ రేబీస్ టీకాను కోర్సు ప్రకారం కుక్కలకు వేయించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపినారు. అనంతరం రేబీస్ వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా పెంపుడు జంతువుల యజమానులకు, పశు వైద్య అధికారులకు కూడా ఈ సందర్భంగా టీకాలు వేశారు. పశుసంవర్ధక శాఖ అధికారి కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి జ్ఞాన శేఖర్, వైద్య ఆరోగ్యశాఖ ఇమినైజేషన్ అధికారి రవి నాయక్, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది జంతువుల యజమానులు, పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** మండలం,జిల్లెడబండ గ్రామం నందు జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో నిజం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా భూమికోసం,భుక్తి కోసం,ప్రజల విముక్తి కోసం పోరాడి అమరుడైన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. పాలమూరు జిల్లాలో పేద కుటుంబంలో జన్మించిన పండుగ సాయన్న తన చిన్నతనం నుండే పేదరికంలో ఉన్న ప్రజలకు ఆకలి తీర్చడం కోసం అక్రమార్కుల అక్రమ సొమ్మును దోచి పేద ప్రజలకు పంచిన మహా యోధుడని,150 సంవత్సరాల క్రితమే సమ సమాజం గురించి ఆలోచించి అమలు పరచిన మహావ్యక్తి అని, పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని,ప్రభుత్వము పండుగ సాయన్న జయంతి,వర్ధంతి లను అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ తాలూకా అధ్యక్షులు జగదీష్, జిల్లా జాయింట్ సెక్రెటరీ నెంబర్ నర్సింహులు, గద్వాల్ తాలూకా ప్రధాన కార్యదర్శి దడవై నరసింహులు, జిల్లెడ బండ,మాజీ సర్పంచ్ మద్దిలేటి,కె.కె భాయి,చాపల చిన్న,గుడిపాడు రమేష్,గద్వాల్ పట్టణ ప్రధాన కార్యదర్శి డబ్బులేటి నరసింహులు,గద్వాల్ పట్టణ యువజన అధ్యక్షులు రఘు,పరుశరాముడు,రవి, రాము,చిన్న హానుమంతు,ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి 50 వేల విరాళం

### - అందించిన కాంగ్రెస్ నాయకులు హరికిషన్ నాయక్..



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తిమ్మి నోనీ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ .ఆలయ నిర్మాణానికి. రాచుర్ తాండ. కాంగ్రెస్ నాయకులు హరికిషన్ నాయక్. 50వేల రూపాయలు ఆలయ కమిటీ నిర్వాహ కులకు ఆదివారం. అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .తిమ్మి నోనీ పల్లి,రాచుర్ తండా. ప్రజలకు ఎల్లప్పుడూ అండ గా ఉంటనాని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్. రామచంద్రారెడ్డి. ప్రశాంత్ రెడ్డి. రమా కాంత్ రెడ్డి యాది రెడ్డి. రమేష్ రెడ్డి. శివరాజ్ గౌడ్. శేఖర్ గౌడ్ రవి గౌడ్ శ్రీను శ్రీకాంత్. జగదీష్ హర్ష. కృష్ణ. రామ స్వామి .కృష్ణ య్యా.వెంక టయ్యా. బాలరాజ్. నాగమ్మ. అలివేలమ్మ చంద్రమ్మ. అలివేల. శోభన్. నరసింహా. లక్ష్మ య్యా. గోపాల్. నాయక్. చిన్న నాయక్. కిషన్. గోపా ల్ .రవీందర్. తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల, రాజాపూర్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757